పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్స్ , గ్లవ్స్, హ్యాండ్ వాష్‌లను అందజేసిన ఎంపీఓ జోగం రాజు

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 26:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్స్ , గ్లవ్స్, హ్యాండ్ వాష్ లను ఎల్లారెడ్డిపేట మండల పంచాయతీ అధికారి జోగం రాజు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పదిర గ్రామపంచాయతీ కార్యదర్శి సారిక , కారోబార్ శ్రీనివాస్ పారిశుద్ధ్య కార్మికులు తెడ్డు రాజు, జడల రాజ్ కుమార్, తెడ్డు లక్ష్మి లు పాల్గొన్నారు.

కిష్టం పల్లి వద్ద రోడ్డు ప్రమాదం క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో తరలింపు

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 26:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి వద్ద రాత్రి పూట తన టివిఎస్ వాహనం పై వెళు న్న రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మార్వాడి రాములు తన ద్విచక్ర వాహనంపై వెళ్తూ జారీ కింద పడగా అటు వైపు వెళ్తున్న స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, సెస్ హెల్పర్లు ఏనుగుల వెంకటేష్,దాసు లు రాములు కు చెందిన ద్విచక్ర వాహనం ను పక్కకు పెట్టి 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు.ఈ విషయాన్ని ఒగ్గు బాలరాజు యాదవ్ వెంట ఉన్న రాచర్ల గొల్లపల్లి కి చెందిన అందే శేఖర్ రాములు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని రాములు ను వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

టాటా ఏఐఏ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ

కరీంనగర్ జులై 26(వాయిస్ టుడే)దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ తమ ప్రాణాలకు తెగించి శత్రువుల కుట్రలను తిప్పి కొడుతూ దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమర జవానుల త్యాగాల్ని స్మరించుకునే సందర్భంగా నగరంలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ తీయడం జరిగింది. ర్యాలీ అనంతరం మాజీ మరియు సెలవులో ఉన్న సైనికులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఓఏ సాయినాథ్ మాట్లాడుతూ మాజీ సైనికులతో పాటు ఈ ర్యాలీలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని, వారిని సత్కరించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాజీ సైనికులకు టాటా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి సేవ చేయడంలో టాటా కంపెనీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. దేశానికి రక్షణగా సైనికులు పనిచేస్తున్నారని, కుటుంబ బాధ్యతలను మోసే వారికోసం మా సిబ్బంది సైనికుల వలె ఇన్సూరెన్స్ ద్వారా ఆర్థిక రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు సాగర్ ,రాజిరెడ్డి, మనోహర్రావు ,సంపత్ రావు పరంధామయ్య, డివి రెడ్డి ,రాజ్ కుమార్ ,రవీందర్ రెడ్డి ,మోహన్ ,ఠాకూర్ సుధీర్ సింగ్ ,అనిల్ మరియు నరేందర్ రావు ,వీరస్వామి, ఆదర్శ్, సుమలత, చంద్రశేఖర్ గౌడ్, లీడర్లు, సలహాదారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో డ్రై డే నిర్వహించిన సిబ్బంది

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 26:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఫ్రై డే డ్రై డే సందర్భంగా గ్రామంలోని పలు వార్డులలో డ్రై డే నిర్వహించారు.మురికి నీటి గుంతలలో నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేశారు.పలువురి ఇండ్లలో చాలా రోజుల నుండి నీరు నిల్వ ఉన్న డ్రమ్ములు గుర్తించి వాటిని కింద పడ వేశారు. వర్షాకాలం దృష్ట్యా నిల్వ ఉన్న నీటిని వాడుకోవద్దని నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు అభివృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా ప్రబలుతుందని ఇట్లాంటి వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పలు వార్డుల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బుచ్చి లింగు సంతోష్ గౌడ్, వైద్య సిబ్బంది శారద,లక్ష్మి, ఐ కే పి సి ఎ పంతులురి వాణిశ్రీ, గ్రామ పంచాయతీ సిబ్బంది ఆంజనేయులు,గంగయ్య లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు ఘన సన్మానం

సుల్తానాబాద్,న్యూస్ పెద్దపెల్లి జిల్లా జూలై 26(వాయిస్ టుడే) లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ ఇరవై ఐదవ వార్షికోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రం స్వప్న కాలనీలో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనికులకు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులు మాట్లాడుతూ... భారత్ పాకిస్తాన్ మధ్య పంతొమ్మిది వందల తొంభై ఎనిమిది లో కుదిరిన కాశ్మీర్ శాంతి ఒప్పందం లాహోర్ డిక్లరేషన్ను ఉల్లంఘించి కాశ్మీర్ ను ఆక్రమించుకోవడానికి దొడ్డి దారిన భారత భూభాగంలోని కార్గిల్ సెక్టర్ లో ద్రాస్, బటాలిక్, టైగర్ హిల్స్ వంటి ప్రాంతాలలో పాకిస్తాన్ ఆర్మీ, ఉగ్రవాదులు చొరబడగా తప్పనిసరి పరిస్థితులలో మన భారత దేశం "ఆపరేషన్ విజయ్" పేరుతో దాదాపు రెండు లక్షల మంది సైనికులతో మూడు నెలల పాటు అత్యంత ప్రతికూల పరిస్థితులలో వీరోచితంగా పోరాడి తిరిగి మన స్థావరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ యుద్ధంలో ఐదు వందల ఇరవై ఏడు మంది సైనికులు అమరులైనారు. దేశం కోసం తమ ప్రాణాలకు తెగించి యుద్ధం చేసిన భారత సైనికుల ధైర్య సాహసాలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ సైనికులు తమను సత్కరించినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి,రాయల్ల నవీన్, తమ్మన వేణి సతీష్,మాజీ సైనికులు నారాయణ, వెంకటస్వామి, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు తెలుసుకొని గ్రావెల్ మట్టితో మోడల్ స్కూల్ రహదారి చదును చేయించిన ఎమ్మెల్యే

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 26: బోయిన్పల్లి మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ రోడ్డు బాగోలేదని విద్యార్థులు పాఠశాలకు వచ్చే లకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చెప్పగానే వెంటనే స్పందించి శుక్రవారం మోడల్ స్కూల్ కి వెళ్లే దారిలో మొరం పోయించి రాకపోకలకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చదును చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ తో పాటు విద్యార్థులు సమస్య చెప్పిన 24 గంటల్లోపు మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని ఎల్లేష్ ,కొప్పుల నగేష్, అక్కనపల్లి ఉపేందర్, సంబ లక్ష్మీరాజం,అమ్మి గల్ల గోపాల్, మహేందర్ ,ముండయ్య, మైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

తిమ్మాపూర్ సర్కిల్ ఆఫీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్ జులై 26(వాయిస్ టుడే)కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా సర్కిల్ పరిధి పోలీస్ స్టేషన్ లోని అధికారుల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలో ఎక్కువగా రాష్ట్ర రహదారి విస్తరించి ఉన్నందున తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, అవసరమైతే ఇతరశాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలు నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ ఇసుక రవాణా , పి.డి.ఎస్. బియ్యం , పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం,తగిన కేసులు నమోదు చేసి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్రె స్వామి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

యువతను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్ హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 26: తెలంగాణ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ యువతను విస్మరించిందని డివైఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని , ప్రైవేట్ భాగస్వామ్యం కాకుండా ప్రభుత్వమే పూర్తిగా భాగస్వామ్యమై ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముసాయిదా ను తయారు చేసి మొత్తం 17 ప్రాధాన్య రంగాలను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్తుంది.పిపిపి మోడల్ లో ఈ యూనివర్సిటీ నెలకొల్పుతామని ప్రకటించడం ప్రభుత్వ విధానం సరియైంది కాదన్నారు.ప్రైవేట్ భాగస్వామ్యం కాకుండా పూర్తిస్థాయిలో ప్రభుత్వమే నిర్వహణ భాద్యత తీసుకొని ఏర్పాటు చేయాలి. ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీకి నిధులు కేటాయించకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో ఏవిధంగా అందుబాటులోకి తీసుకువస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో యూత్ డిక్లరేషన్ లో భాగంగా జాబ్ క్యాలండర్, నిరుద్యోగ భృతి ,యూత్ కమిషన్ ను ఏర్పాటు చేస్తామని యువతకు హమీలు ఇచ్చారు.కానీ ఈ హామీల ప్రస్తావనే లేకుండా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రకటనలకు పరిమితమవుతున్నట్లుగానే ఈ ప్రభుత్వ వ్యవహారం ఉన్నదన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలను సవరించి యువజన,క్రీడారంగాలను ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ అధికారిగా సమ్మిరెడ్డి

సుల్తానాబాద్, జులై 26(వాయిస్ టుడే) మండల పంచాయతీ అధికారిగా సమ్మిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలలో భాగంగా నూతనంగా వచ్చిన ఏం సమ్మిరెడ్డి మండల పంచాయితి అధికారి, మరియు పి సచిన్ ఏ ఈ పి ఆర్ బాధ్యతలు స్వీకరించడంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్య దర్శన్ రావు తో పాటు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

అమర జవానుల త్యాగాలు మరువలేనివి

బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి బోయినపల్లిలో కొవ్వొత్తులతో ర్యాలీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 26: బోయినపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ తమ ప్రాణాలకు తెగించి శత్రువుల కుట్రలను తిప్పి కొడుతూ దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమర జవానుల త్యాగాల్ని స్మరిస్తూ కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ తీయడం జరిగిందన్నారు.బిజెపి చొప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ఉపాధ్యక్షులు మెరుపుల గంగాధర్ గౌడ్, బిజెపి మండల కార్యదర్శి బొటుకు తిరుపతి, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్, నాయకులు తుమ్మనపల్లి కిరణ్, శ్రావణ పెల్లి, అనిల్ రాపాల్గొన్నారు.

గొర్రె పిల్లను రక్షించే ప్రయత్నంలో గొర్రెల కాపరి మృతి

చిగురుమామిడి పోలీసుల చొరవతో మృతదేహాన్ని బయటకు తీసిన గజ ఈతగాళ్లు

చిగురుమామిడి (వాయిస్ టుడే): బావిలో పడ్డ గొర్రె పిల్లను రక్షించేందుకు ప్రయత్నించిన గొర్రెల కాపరి అదే బావిలో పడి మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రేకొండ గ్రామానికి చెందిన మొగిలి బొందయ్యయాదవ్(75), సంగెం కనకయ్య అనే ఇద్దరు గొర్రెల కాపరులు తమ గొర్రెలను కాస్తూ జీవనం సాగిస్తున్నారు. అదే వృత్తిలో భాగంగా శుక్రవారం మూడున్నర గంటల సమయంలో బొడ్డు శంకర్ వ్యవసాయ పొలం వద్ద గొర్రెలను కాస్తుండగా ఓ గొర్రె పిల్ల బావిలో పడింది. బావిలోకి దిగి గొర్రెను రక్షించబోయిన బొందయ్య యాదవ్ అందులో పడిపోయినట్లు తోటి గొర్రెల కాపరి వివరించారు. సమాచారం తెలుసుకున్న చిగురుమామిడి పోలీసులు బావి వద్దకు వెళ్లి గజ ఈతగాళ్లను రప్పించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డుపైన నాట్లు వేసి నిరసన తెలిపిన నరహరి తండ గిరిజనులు

బిటి రోడ్డు, మంచినీటి సౌకర్యం లేక హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పరిధిలోని నరహరితండా గిరిజనులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. చిన్న వర్షానికే రోడ్డు చిత్తడిగా మారి అవస్థలు పడుతున్నామని రోడ్డుపైన ఉన్న బురద నీటిలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. తండా నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముల్కనూర్ వెళ్లడానికి రోడ్డు సరిగా లేక నానా తిప్పలు పడుతున్నామని, గత ప్రభుత్వంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం మెరుగుపడలేదని తండా ప్రజలు వాపోయారు. మిషన్ భగీరథ నీరు కూడా రావడంలేదని తాగడానికి, వాడుకోవడానికి నీళ్లు లేక ఇబ్బందులుపడుతున్నామన్నారు. తండాలో డ్రైనేజీ వ్యవస్థ లేక దోమచెలరేగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇల్లు అమ్మకం ఒకరికి.. రిజిస్ట్రేషన్ మరొకరికి

మోసం చేశాడంటూ బాధితుడు ఆవేదన

భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 26: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ మంగళపల్లికి చెందిన ఏమునూరు సంపత్ డబ్బులు అప్పుగా తీసుకొని ఇల్లు రాసి ఇచ్చి నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు అంబాల బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఏమూనురి సంపత్ డబ్బులు అప్పుగా తీసుకొని తిరిగి చెల్లించమని అడిగితే నేను తిరిగి చెల్లించే స్థితిలో లేనని మా అన్న అయినా ఏమునూరు ఓనేష్ పేరున ఉన్న ఇల్లును, మనుషుల సమక్షంలో రూ.9 లక్షలకు ధర నిర్ణయించి మిగతా రూ .4 లక్షలు చెల్లించి ఇల్లును అంబాల బాబు పేరున నోటరీ చేయించాడు. ఇప్పుడు మళ్లీ ఆ ఇల్లును తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి బిక్షపతి అనే వ్యక్తి పేరున రిజిస్ట్రేషన్ చేయించాడు. నా దగ్గర డబ్బులు అప్పుగా తీసుకొని, మొత్తం తొమ్మిది లక్షలు తీసుకొని నాకు డబ్బులు ఇవ్వకుండా ఇల్లు దగ్గరికి రానీయకుండా నాపై ఫిర్యాదులు చేస్తూ నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వాపోయాడు. నేను మాదిగ సామాజిక వర్గానికి చెందిన వాడను,ఆటో నడుపుకొని జీవిస్తున్నాను. నా కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉందని బాధితుడు అంబాల బాబు మీడియాతో విలపించాడు. డబ్బులు తీసుకొని నాకు నోటరీ చేయించి, రిజిస్ట్రేషన్ చేయకుండా నన్ను మోసం చేసి మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసిన సంపత్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని గోడు వెళ్ళబోసుకున్నాడు.